438) లలిత

ప॥ ఈతని మరచివుంటి మిన్నాళ్ళును। యీతల నే డెచ్చరించె నీతడే పో విష్ణుడు ॥

చ॥ తల్లియై పోషించు తండ్రియై రక్షించు। వుల్లపు బంధుడై వొడ లరయు।
మెల్లనె దాతై ఇచ్చు మెలుతయై యాదరించు। యెల్లవిధ బంధుడు యీతడే పో విష్ణుడు ॥

చ॥ యేలికయై మన్నించు విష్ణుడై బుద్ధిచెప్పు। చాలుమానిసియై యంచల దిరుగు।
బాలుడై ముద్దుచూపు ప్రాణమై లోన నుండు। యీలాగుల బంధు డీతడే పో విష్ణుడు ॥

చ॥ దేవుడై పూజగొను ద్రిష్టిగోచరమై। శ్రీవేంకటాద్రిమీద సిరు లొసగు।
తావై యెడమిచ్చు తలపై ఫలమిచ్చు। యీవలనావల బంధుడీతడే పో విష్ణుడు ॥